

5వ నివేదిక మే 02, 2026

# ఇంటర్న్‌షిప్, జీవితమును మార్చివేయుట

**జూలియా–కాంగో డెమొక్రటిక్ రిపబ్లిక్**

అది జూలియా వద్దు అని నిరాకరించలేని అవకాశం.

ఒకసారి జూలియా తో ఆమె స్నేహితురాలు ఎడ్వెంటిస్ట్ వరల్డ్ రేడియో వారు ఇంటర్న్‌షిప్ పని అనుభవం కోసం కొద్ది కాలం పాటు పనిచేసే విద్యార్థి) కోసం వెతుకుతున్నట్లు చెప్పింది.

“మీకు ఆసక్తి ఉంటే, ఇంటర్న్షిప్ కోసం అవకాశం ఉంది,” అని డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో కోసం హోప్ ఛానల్ డైరెక్టర్గా ఉన్న ఆ స్నేహితురాలు జూలియా కు చెప్పింది. హోప్ ఛానల్ మరియు ఎడ్వెంటిస్ట్ వరల్డ్ రేడియో కలిసి, దేశ రాజధాని కిన్షాసాలో ఒక చిన్న స్టూడియోను పంచుకున్నారు.జూలియా జర్నలిజంలో మాస్టర్స్ ప్రోగ్రామ్ యొక్క చివరి సంవత్సరం పూర్తి చేస్తోంది, మరియు ఆమె తన స్నేహితురాలి సలహా మేరకు పనియందు ఆచరణాత్మక అనుభవాన్ని పొందే అవకాశాన్ని ఉపయోగించుకుంది.

ఆమె ఇంటర్వ్యూ కోసం వెళ్లి సాంకేతిక బృందంలో కలిసి పని చేయుటకు తొమ్మిది నెలల ఇంటర్న్‌షిప్ పొందింది. ఆమె రేడియో కార్యక్రమాలను రికార్డ్ చేస్తుంది మరియు రేడియో స్టేషన్ను నడపడానికి సహాయం చేస్తుంది.

రేడియో స్టేషన్ యొక్క కార్యక్రమాలు జూలియాను ఆశ్చర్యపరిచాయి. ఆమె సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ కాదు మరియు ఆమెకు ఎడ్వెంటిస్ట్ చర్చి గురించి పెద్దగా తెలియదు.

ఒక చర్చి నాయకుడి నేతృత్వంలో నిర్వహించబడిన ఒక సాధారణ ప్రార్థన కార్యక్రమాన్ని ఎడ్వెంటిస్ట్ వరల్డ్ రేడియో ప్రసారం చేసింది మరియు అతను ప్రజల కోసం ఎలా ప్రార్థిస్తున్నాడో చూసి జూలియా హృదయం

స్పందించింది. ఆ చర్చి నాయకుడు  ఆమె కోసం ప్రార్థించినప్పుడు, ముఖ్యంగా ఆమె హృదయం కదిలిపోయింది. ఆయన చేసిన ప్రార్థనలు, ఇంతకూ మునుపు  ఆమె విన్న ప్రార్థనలకు  భిన్నంగా ఉన్నాయి. ఆమె చర్చిలో, ప్రజలు ప్రార్థన చేసినప్పుడు కేకలు వేసేవారు.  "మీరు ప్రార్థన చేసేటప్పుడు కేకలు వేసి అరవాల్సిన అవసరం లేదు. మీరు దేవునితో స్నేహితురాలిగా మాట్లాడవచ్చు" అని  చర్చి నాయకుడు  ఆమెతోచెప్పారు.

జూలియా ను  రేడియో స్టేషన్ ప్రసంగాలు మరియు సంగీతంకూడా ఆకట్టుకుంది. తర్వాత ఆమెను "విలువైన స్త్రీ" అనే ఉదయం కార్యక్రమానికి కో –హోస్ట్ గా  చేయమని అడిగారు. ఆమె మరియు ఒక విమెన్స్ మినిస్ట్రీస్  నాయకురాలు కలిసి,  ఫ్యాషన్, వివాహం మరియు జీవితంలోని ఇతర అంశాలపై బైబిల్ సూత్రాలకు ఎలా నమ్మకంగా ఉండవలెనో  ఇతర మహిళలతో ఇంటర్వ్యూ చేశారు.

ఇంటర్న్షిప్ ముగిసినప్పుడు, జూలియా బాప్టిజం పొంది ఎడ్వెంటిస్ట్ చర్చిలో చేరింది. ఇంటర్న్షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించిన ఆమె స్నేహితురాలు మరియు  హోప్ ఛానల్ డైరెక్టర్, జూలియా  నిర్ణయం గురించి విన్నప్పుడు ఆమె ఎంతో సంతోషించారు.

"మీరు నా స్నేహితురాలు, మరియు ఇప్పుడు మీరు నాకు  సోదరి అయ్యారు," అని ఆమె  చెప్పారు . జూలియా చాలా సంతోషంగా ఉంది! రేడియో ప్రోగ్రామింగ్ ఆమె జీవితాన్ని మార్చివేసింది మరియు  సువార్తను వ్యాప్తి చేయడానికి, రేడియో ఒక  ప్రభావవంతమైన సాధనమని ఆమె గ్రహించింది. "నేను అక్కడే ఉండి సువార్తను ప్రకటించడంలో సహాయపడాలనుకుంటున్నాను" అని ఆమె అనుకుంది.

కొన్ని నెలల తర్వాత ఆమె జర్నలిజంలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందింది మరియు ఆశ్చర్యకరంగా, రేడియో స్టేషన్ డైరెక్టర్ పదవిని కూడా పొందింది. జూలియా చాలా సంతోషించింది మరియు ఆమె దైవిక జ్ఞానం కోసం ప్రార్థించింది. "ప్రభూ," అని ఆమె ప్రార్థించింది.

“నీవు నాకు ఇచ్చిన ప్రతిభను ఉపయోగించి ప్రజలను నీ వైపు నడిపించే మంచి కార్యక్రమాలను రూపొందించడానికి నాకు సహాయం చేయి.”

ప్రసంగాలు మరియు సంగీతంతో పాటు, రేడియో స్టేషన్ నేడు విద్య, కుటుంబ జీవితం మరియు పర్యావరణంపై కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది, ఇది డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో చాలా సవాలుతో కూడుకున్న సమస్య.

శ్రోతలు తాము ఆశీర్వదించబడ్డామని చెప్పినప్పుడు జూలియా హృదయం సంతోషంగా ఉంది.

“నేను ఒక మంచి పనిలో చేరానని అభిప్రాయం నాకు గుర్తు చేస్తుంది” అని ఆమె చెప్పింది. “ఇది నన్ను పని చేస్తూనే ఉండటానికి ప్రోత్సహిస్తుంది.”

రేడియో స్టేషన్ మరియు హోప్ ఛానల్ కిన్షాసాలోని చిన్న స్టూడియోను పంచుకుంటూనే ఉన్నాయి. ఈ త్రిమాసంలో 13వ సబ్బాతు కానుకల సహాయంతో జూలియా పెద్ద స్టూడియోలోకి మారడానికి ఎదురుచూస్తోంది, దీనిని క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్ అని కూడా పిలుస్తారు. ఈ కానుకలు ఎడ్వెంటిస్ట్ వరల్డ్ రేడియో, హోప్ ఛానల్, సోషల్ మీడియా సువార్తిక కేంద్రం మరియు కిన్షాసాలో ఫ్రెంచ్ భాషా కాల్ సెంటర్ను కలిగి ఉన్న మీడియా సెంటర్ను నిర్మించడానికి ఉపయోగించబడుతుంది.

‘‘వేము మీడియా సెంటర్ ద్వారా చాలా మందిని చేరుకోగలుగుతాము,” అని జూలియా అన్నారు. “ఇది ఆఫ్రికాలోని ఫ్రెంచ్ మాట్లాడే అన్ని దేశాలకు చేరుకుంటుంది.”

ఈ ముఖ్యమైన ప్రాజెక్టుకు ధారాళంగా కానుకలు సమర్పించినందులకు కృతజ్ఞతలు.